# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు
# అవగాహన కలిగి ఉండాలి

సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మీనారాయణ

సైబర్ జాకృత్క దివాస్ సందర్భంగా

నల్గొండ మెడికల్ కాలేజీలో

అవగాహన కార్యక్రమం



వివరాలు 3లో..

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 6 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10





కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాలను పరిశీలన

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల లో భాగంగా గడచిన 15 నెలల్లోనే 1600 కోట్ల రూపాయల ఎల్ ఓసీలను అందిస్తున్నాం

కనగల్ లో ఏర్పాటు చేసిన గ్లూకోమా సెంటర్ పై అధికారులు జిల్లాలోని ప్రజలందరికి అవగాహన కల్పించాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

వివరాలు 6లో..

# కనగల్ మండల కేంద్రంలో వివిధ ..
# అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

నల్గొండ మార్చి (ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్రప్రభుత్వం ప్రాథమిక విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాలను సందర్శించిన అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లా, కనగల్ పి హెచ్ సి లో తెలంగాలోనే మొట్టమొదటిసారిగా కంటి వ్యాధులకు సంబంధించిన గ్లూకోమో సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రోగం రాకముందే పరీక్షల ద్వారా గుర్తించినట్లయితే ఎలాంటి జబ్బుల బారినపడకుండా ఉండొచ్చని అన్నారు. ముందుగా తన నియోజకవర్గంలో ఇలాంటి పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందని, అనంతరం జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా గ్లూకోమో కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల లో భాగంగా గడచిన 15 నెలల్లోనే 1600 కోట్ల రూపాయల ఎల్ ఓసీలను అందించడం జరిగిందన్నారు. ఎవరైనా పేద ప్రజలు వైద్యం కోసం వస్తే 24 గంటలు ఎల్ఓసిని అందజేస్తున్నామని,



## ప్రశాంత వాతావరణం లో రంజాన్ పండుగను జరుపుకుందాం..

**- శాంతి కమిటీ సభ్యులు - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ మార్చి 05(ప్రజాజ్యోతి ప్రతినిధి): శాంతియుత వాతావరణం లో, ప్రశాంతంగా, సోదర భావంతో ఈ సంవత్సరం రంజాన్ పండుగను జరుపుకుందామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన



వివరాలు 7లో..

## ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నీటిని విడుదల చేయాలి

-రెండు పంటలకు నీటిని అందించిన ప్రభుత్వం బిఆర్ఎస్.

-పంటలు ఎండుతున్న చోద్యం చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

- హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గ రైతులపై కపట ప్రేమ చూపిస్తున్న ఉత్తం దంపతులు.

-నీటిపారుదల శాఖమంత్రి ఇలాకాలో ఎండుతున్న పంటలు.

-కోదాడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.



వివరాలు 4లో..

## హెూరాహెూరీగా కోదాడ ప్రీమియర్ లీగ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు



**కోదాడ టౌన్, మార్చి 5 (ప్రజా జ్యోతి):** కోదాడ ప్రీమియర్ లీగ్ 2 ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలు కోదాడ పట్టణంలోని కటకమ్మ గూడెం బైపాస్ రోడ్ లో గల మైదానంలో గత 3 రోజుల నుంచి హెూరహెూరిగా సాగుతున్నాయి. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా జగ్గయ్యపేట, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, సూర్యాపేట, హుజూర్నగర్ పట్టణ పోలీస్ టీం మదర్ తెరిసా యూత్ జట్లు పోటీల్లో పాల్గొన్నాయి.

## కోదాడలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**- కోదాడలో ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా ప్రారంభమయ్యాయి**



**కోదాడ టౌన్, మార్చి 5 ( ప్రజా జ్యోతి):** బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటల వరకు పరీక్ష జరగగా.. విద్యార్థులను గంట ముందు నుంచే అంటే ఉదయం 8 గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఇక పరీక్ష మొదలయ్యాక 9.05 నిమిషాలకు వచ్చిన విద్యార్థులను కూడా పరీక్షకు అనుమతించారు. తొలిరోజు పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులకు వాచ్లు, సెల్ఫోన్లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను లోనికి అనుమతించలేదు.

## ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపుపై సంబరాలు



**నాంపల్లి, మార్చి,05(ప్రజా జ్యోతి):**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పింగిలి శ్రీపాల్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిచినందున పిఆర్టియు టి ఎస్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. శ్రీపాల్ రెడ్డి ని గెలిపించిన ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసి, మిఠాయిలు పంపిణి చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు అన్ని శ్రీపాల్ రెడ్డి పరిష్కరిస్తారని నాంపల్లి మండల రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు రఘువర్ధన్ రావు, బాలాజి, యుగేందర్,అరుణ్ కుమార్ ,కిరణ్ కుమార్, వెంకటయ్య, శ్రీధర్ రెడ్డి, ఇనాశమ్మ, సైదులు, యాదగిరి తదితరులు తెలియజేశారు.

# పూర్తిస్థాయిలో అందనిరైతు భరోసా..ఆందోళనలో రైతాంగం

**- ప్రభుత్వంపై తిరగబడే సమయం ఆసన్నం**

**- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ, మార్చి 05,( ప్రజాజ్యోతి ):**తెలంగాణ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో రైతు భరోసా అందక రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్. పట్టణంలోని బీసీ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు పథకాన్ని అమలు చేసి ఎకరాకు 5000 రూపాయల చొప్పున ప్రతి రైతుకు అందించిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడిచిన ప్పటికీ నేటికీ పూర్తిస్థాయిలో రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేయకపోవడంతో రైతులందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఒకపక్క నకిలీ విత్తనాలు, దొరకని ఎరువులు, అందని ప్రభుత్వ సాయం , గిట్టుబాటు ధరలు అందక రైతుల అవస్థ చెందుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.రైతులు ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకంగా ఉన్నారని,ప్రభుత్వంపై త్వరలోనే రైతులు తిరగబడే సమయం ఆసన్నమవు తుంద న్నారు.ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజ్, సిద్ధం రాజు, నాయిని భాస్కర్, అంజి గౌడ్, గంగాధర్, ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ తో భయం వద్దు సద్వినియోగం చేసుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు

**విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**

**స్లేట్ ది స్కూల్ ఫౌండర్ వాసిరెడ్డి అమర్ నాథ్**







**కోదాడ టౌన్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని స్లేట్ ది స్కూల్ ఫౌండర్ వాసిరెడ్డి అమర్ నాథ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అమృత రామాను జరావు ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఛాలెంజ్ అనే అంశంపై ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి శేష ప్రసాద్ అధ్యక్షతన కళాశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. సెమినార్ ను ఉద్దేశించి వాసిరెడ్డి అమర్ నాథ్ మాట్లాడుతూ ఏ రంగంలో చూసినా ఏఐ హవా నడుస్తుందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ తో భయం అవసరం లేదన్నారు. కాలంతోపాటు టెక్నాలజీలో అనేక మార్పులు వస్తున్నాయని రానున్న రోజుల్లో ఏఐ లక్షల ఉద్యోగాలు సృష్టిస్తుందని సాంకేతికత పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి భవిష్యత్తులో ఎలాంటి డోకా ఉండద న్నారు. సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు నాంది పలకాలని సూచించారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టుకోవాలన్నారు. ఈ సెమినార్ లో కళాశాల డైరెక్టర్ నాగార్జున, ప్రిన్సిపల్ గాంధీ, కోమరగిరి రంగారావు, ట్రస్ట్ సభ్యులు కొండపల్లి శారద ప్రసాద్, కొండపల్లి శ్రీ వాత్సవ్, కొండపల్లి శ్రీకర్, న్యాయవాది అక్కిరాజు యశ్వంత్, కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యంతో,ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు...!

**- ఎం ఇ ఓ బాలు నాయక్**

**- జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ**



**మిర్యాలగూడ, మార్చి 05,( ప్రజాజ్యోతి ):** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో, లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు మండల విద్యాశాఖ అధికారి బాలు నాయక్. బుధవారం పట్టణంలోని బంగారుగడ్డ ప్రభుత్వ పాఠశాలలో జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని, విద్య ద్వారానే అన్ని రకాల కలలు సహకారం అవుతాయి అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పదిలో మంచి ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందజేసిన జనయేత్రి ఫౌండేషన్ అభినందించారు. పరీక్షల్లో గ్రేడ్ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మునీర్. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు వీరనారాయణ, ఫౌండేషన్ సభ్యురాలు ఫెరోజా, డాక్టర్ బాలాజీ నాయక్, షేక్ అహ్మద్, ఉపాధ్యాయులు రామ్ సింగ్ ఎల్లమ్మ,రజిని,లక్ష్మీ, శ్రీనివాస్ సైదిరెడ్డి, యాదగిరి,అమీర్ అలీ షాహిర్, రఫీ,సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్,సైబర్ నేరాల పై అవగాహన

**గరిడేపల్లి,మార్చి 05(ప్రజా జ్యోతి):**ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎస్ఐ చలికంటి నరేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల నందు షీ టీమ్స్,డ్రగ్స్,సైబర్ నేరాలు, డ్రగ్స్,రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్బంగా హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ మాట్లాడుతూ షీ టీమ్స్,సైబర్ నేరాలపై,గంజాయి, డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామన్నారు .సైబర్ మోసాలకు గురి కావద్దనీ, బ్యాంక్ ఖాతా, కార్డ్,%యూ% వివరాలు ఇతరులకు తెలపవద్దని,ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దనీ మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక,పాటలతో విద్యార్థినిలకు,అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ శైలజ,మహిళా కానిస్టేబుల్ రఫీయ బేగం, పోలీస్ సిబ్బంది నాగేష్, ప్రశాంత్,గోపీ,రాము, అవినాష్,కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య,గోపయ్య,క్రిష్ణ, నాగార్జున,చారి,మరియు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.



## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన సీఐ నాగరాజు, ఎంఈఓ సైదా నాయక్








**నల్గొండ మార్చి 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నార్కట్ పల్లి సిఐ నాగరాజు, మండల విద్యాధికారి సైదా నాయక్, ఎస్సై ధర్మ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నేషనల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైన్ విద్యార్థులు వచ్చిన ముఖ్య అతిథులకు గౌరవ వందనం చేసి స్వాగతం పలికారు. అనంతరం సీఐ నాగరాజు జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, కష్టపడి చదివితే అందరికీ మొదటి ర్యాంకు వస్తుంది కానీ, క్రీడల్లో మాత్రమే గెలుపు ఓటములు ఉంటాయని, క్రీడలు ఆడటం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, ప్రతి విద్యార్థి కచ్చితంగా క్రీడల్లో పాల్గొనాలని, సమాజంతో క్రమశిక్షణగా ఎలా ఎదగాలో విద్యార్థులకు తెలియజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ ధర్మ, పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్, జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏఓ పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ

### సైబర్ జాకృత్క దివాస్ సందర్భంగా నల్గొండ మెడికల్ కాలేజీలో అవగాహన కార్యక్రమం



**నల్గొండ మార్చి 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశానుసారం, నల్గొండ సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో, నల్గొండ డి.ఎస్.పి కే శివరాం రెడ్డి సూచన మేరకు, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నల్గొండ వన్ టౌన్ పరిధిలోని నల్గొండ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సైబర్ జాకృత్క దివాస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సైబర్ నేరాలు పలు రకాలుగా ఉంటాయని వాటిపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సైబర్ స్టాకింగ్, వర్క్ ఫ్రం హోం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ, కొన్నిసార్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులను కాజేస్తారని వివరించారు. అట్టి వాటిని నమ్మకూడదని, ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని, తదుపరి సమీప పోలీస్ స్టేషన్ ని సంప్రదించమని తెలియజేశారు.నేటి సమాజంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగిందని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా వాడకం సరైన పద్ధతిలో ఉండాలని, మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టుకోకూడదని, ఇంటర్నెట్ అనేది జ్ఞానాన్ని పెంచుకోవడానికి తప్ప, మరొక విధంగా వాడకూడదని, ముఖ్యంగా విద్యార్థినిలు వారి వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడం మంచిదని, అపరిచిత వ్యక్తులను ఫేస్బుక్లో గాని, ఇంస్టాగ్రామ్ లో గాని, మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో స్నేహితులుగా యాక్సెప్ట్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లను అటెండ్ చేయకూడదని, అదేవిధంగా విద్యార్థులు బెట్టింగ్ యాప్ లకి దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు మొదట డబ్బు ఆశ చూపి, తదుపరి మన ఫోన్లో ఉన్న డేటాను తస్కరించి, తద్వారా మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించడం జరిగింది.అదే విధంగా ప్రతి సోమవారం సైబర్ నేస్తం కార్యక్రమంలో భాగంగా బాధితులు తమ సమస్యల పరిష్కారం కొరకు 87126 58079 కాల్ చేసి మీ సమస్యలు తెలుసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ఫ్యాకల్టీ, సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సైదులు, సైబర్ క్రైమ్ సిబ్బంది రియాజ్, మోక్షిత్, ఫారుక్ మరియు మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# సొంత తమ్ముడిని కోల్పోయా...

### నిత్యం జర్నలిస్టుల సమస్యల కోసం కృషి చేసే వ్యక్తి రఘు

### రఘు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

### సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్

**కోదాడ టౌన్ ,మార్చి 5 (ప్రజా జ్యోతి):**రఘు మృతి నిజంగా తీరని లోటు అని సొంత తమ్ముడిని కోల్పోయానని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. బుధవారం రఘు దశదినకర్మలో పాల్గొని రఘు చిత్రపటానికి ఎలక్ట్రానిక్ఏ ప్రింట్ మీడియా సభ్యులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం రఘు కుటుంబ సభ్యులను ఓదార్చరు . రఘు కుటుంబానికి జర్నలిస్టులు అందరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అన్నా అంటూ ఆప్యాయంగా పలకరించే మనిషి కనిపించకపోవడం నిజంగా మనస్సును కలిచి వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టి యు డబ్ల్యూ జే హెచ్,143 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ఏప్రింట్ మీడియా సభ్యులు ఉన్నారు.



## జాతీయ సదస్సులో ప్రసంగించనున్న పంబాల పర్వతాలు



**మల్లేపల్లి,మర్చి 5, ప్రజాజ్యోతి:**భారత సాంస్కృతిక మంత్రిత్వశాఖ వారు ఈ నెల 12, 13, 14, తేదీలలో ఆంధ్రపదేశ్ రాష్ట్రం కుప్పం ద్రవిడియన్ విశ్వవిద్యాల యంలో "దక్షిణ భారతదేశంలోని జానపద మరియు గిరిజన సంఘాల సాంప్రదా య వ్రాతప్రతులు" అనే అంశంపై నిర్వహించబోయే జాతీయ సదస్సులో హైద్రాబాద్ విశ్వవిద్యాలయం నుంచి పంబాల పర్వతాలు ఈ సదస్సులో పాల్గొని "గిరిజన తాళపత్ర గ్రంథాలను సంరక్షించడం - సాంస్కృతిక, చారిత్రక మనుగడ, ఆవశ్యకత" అనే అంశంపై ఆయన ప్రసంగిస్తారు. దక్షిణ భారతంలో జాతీయ భాషను తప్పని సరి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్న ప్రస్తుత తరుణంలో జరుగుతున్న ఈ సదస్సులో పర్వతాలు ప్రసంగించబోయే ఈ అంశం దక్షిణ భారత జానపద తెగల నుండి నేటి తరానికి అందుతున్న చరిత్ర సంస్కృతి ప్రాముఖ్య వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత గురించి చర్చించడం విశిష్టతను సంతరించుకోబోతుంది. ఈ సందర్భంగా హైద్రాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.జే.రావు, తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య. పిల్లలమర్రి రాములు, పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పర్వతాలు ను అభినందించారు.

### ఎస్సై క్రాంతి కుమార్ జన్మదిన సందర్భంగా అన్నదానం



**నార్కట్ పల్లి,మార్చి 5 ( ప్రజా జ్యోతి )** నార్కట్ పల్లి పట్టణ ఎస్సై క్రాంతి కుమార్ జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని మనం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిత్యం నిరుద్యోగులకు మరియు నిస్సాయిలకు, బాటసారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడి హరికృష్ణ. కొంపెల్లి సైదులు. రాజు పాల్గొన్నారు.

# రఘు మృతి అత్యంత బాధాకరం

### మంచి జర్నలిస్టు మిత్రుడు ని కోల్పోయాం

### కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ టౌన్, మార్చి 5 (ప్రజా జ్యోతి):**కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు జర్నలిస్టు రఘు మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం రఘు దశదినకర్మలో భాగంగా పట్టణంలోనీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రఘు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రఘు పిల్లలు ఇద్దరిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా పలకరించి అధైర్య పడవద్దు అని ఓదార్చారు. జర్నలిస్టుగా రఘు సుపరిచితులని తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై నిత్యం మాట్లాడే వారిని గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక పనులు చేయించేవాడని పేర్కొన్నారు. పట్టణంలో, నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల చేత ప్రశంసలు అందుకున్నారని అన్నారు. వారి కుటుంబానికి అని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ శివాలయానికి 1.49 వేలు భక్తుల విరాళం



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 05, (ప్రజాజ్యోతి)** : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ లోని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి కి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు 1,49,064 వేల రూపాయలను విరాళం అందించారు. బుధవారం ఎండోమెంట్ అధికారులు హుండీ ఆదాయాన్ని లెక్కించారు. అర్చనల రూపంలో 43 560, అభిషేకాలు 47400, విరాళాలు 10000, హుండీ లో 48,104 విరాళాలు అందజేశారు. మొత్తం ఒక లక్ష 49 వేల 64 రూపాయలు భక్తుల ద్వారా ఆదాయం వచ్చినట్లు ఎండోమెంట్ అధికారి చిలువేరు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ కార్యనిర్వాహణాధికారి చిత్తడి వెంకటరెడ్డి, భువనగిరి డివిజన్ పరిశీలకురాలు వెంకటలక్ష్మి, అర్చకుడు శరత్ చంద్ర, మాజీ సర్పంచ్ భారతమ్మ, జరుపుల భాస్కర్, కాట్రోత్ కుమార్, పిల్లి శంకర్, పాలకూర రాజు, ఈశ్వర్, నరసింహ, మారయ్య పాల్గొన్నారు.

## ఈనెల 6నుండి 8వరకు లక్ష్మీపురం పేదలు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలి...!

### - తహసిల్దార్ హరిబాబు



**మిర్యాలగూడ, మార్చి 05,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఇల్లు లేని పేదలు ఈనెల 6 నుండి 8 వరకు దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ కే.హరిబాబు తెలిపారు. బుధవారం స్థానికంగా మాట్లాడుతూ గతంలో పేదల జిల్లా స్థలాలు పంపిణీ చేసేందుకు సర్వేనెంబర్ 437లో 4.37 ఎకరాల భూమి సేకరించిందని అన్నారు. అప్పట్లో పేదల ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదని కొంతకాలంగా ఆ భూమి నిరుపయోగంగా ఉంది. ఆ భూమి అన్యక్రాంతం కాకుండా ఇటీవల సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఇల్లు లేని పేదలకు భూమి పంపిణీ చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారని, గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు గారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల వివరాలతో దరఖాస్తును పంచాయతీ కార్యదర్శి కి కానీ, మిర్యాలగూడ తాహసిల్దార్ కార్యాలయంలో కానీ అందజేయాలని కోరారు ఈ అవకాశాన్ని లక్ష్మీపురం గ్రామం పేద ప్రజల వినియోగించుకోవాలని కోరారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలి



**మునగాల మార్చి 5 (ప్రజా జ్యోతి):**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లుల పంపిణీలో భాగంగా మునగాల మండలంలోని తాడ్వాయి గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎన్నుకోవడంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోలా ఆంజనేయులు తాడువాయి గ్రామ కార్యదర్శి రాము నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఎల్2, ఎల్3 నుండి ఎల్1 లోకి మార్చి ఇల్లులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లొడంగి వెంకయ్య బీమ్లు లో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపైసిపిఎం పోరుబాట...!

### - 24 నుంచి 26 వరకు రిలే నిరాహారదీక్షలు,27 న జిల్లా కేంద్రంలో మహా ధర్నా..!!

### - జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి




**మిర్యాలగూడ, మార్చి 05,( ప్రజాజ్యోతి ):**ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరుబాట నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పార్టీ శ్రేణులను కోరారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజల కోసం పనిచేసే సిపిఎం ప్రజా సమస్యలపై పోరుబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 10వ తేదీ వరకు అన్ని గ్రామాలలో, పట్టణంలోని వార్డులలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు అధ్యయనం చేపట్టాలని కోరారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందే విధంగా సంతకాల సేకరణ చేపట్టాలని, ప్రజా సమస్యలను గుర్తించి వాటిని రాసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజా సమస్యలను గుర్తించేందుకు ర్యాలీలు, సభలు నిర్వహించాలని కోరారు ఈ నెల 10 నుంచి 15 తేదీలలో అన్ని గ్రామాలలో పట్టణంలోని వార్డులలో బస్తీ ఆందోళన చేపట్టాలని కోరారు. నియోజవర్గ కేంద్రాలలో ఈనెల 24, 25,26 తేదీలలో రిలే నిరాహార దీక్షలుచేయాలన్నారు. మార్చి 27న జిల్లా కేంద్రంలో మహా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ నెల 23 న వాడవాడనా గ్రామ గ్రామాన భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు భగత్ సింగ్ చరిత్రను యువకులకు వివరించిచైతన్యపరచాలన్నారు కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి,భవాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఆయూబ్, నాయకులు అరుణ, కోడి రెక్క మల్లయ్య, పల్లా బిక్షం, కరిమున్నిసా బేగం, చుండూరు శ్రీను,వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి కాకతీయ సేవా సమితి అండగా ఉంటుంది

### - కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆర్థిక సహాయం అందజేత



**కోదాడ టౌన్, మార్చి 5 (ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సహకారం అందించి అండగా ఉంటున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. బుధవారం బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద నిరుపేద కుటుంబాలకు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు, ప్రతిభ కలిగి చదువు దూరమైన విద్యార్థులకు 1,10,000 ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేసి మాట్లాడారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కులాలకు,మతాలకు అతీతంగా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గతంలో కూడా ఎంతోమందికి తమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా సహకారం అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, సురేష్, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, ఫారమౌంటు అధినేత వెనిగళ్ళ సురేష్, గంట సత్యనారాయణ కాకర్ల వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు, భ్రమరాంబ,అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నీటిని విడుదల చేయాలి

-రెండు పంటలకు నీటిని అందించిన ప్రభుత్వం బిఆర్ఎస్.

-పంటలు ఎండుతున్న చోద్యం చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

- హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గ రైతులపై కపట ప్రేమ చూపిస్తున్న ఉత్తం దంపతులు.

-నీటిపారుదల శాఖమంత్రి ఇలాకాలో ఎండుతున్న పంటలు.

-కోదాడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.





**మునగాల మార్చి 5 (ప్రజా జ్యోతి):**-ఎస్సారెస్పీ కాల్వకు నీరు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం నేలమర్రి గ్రామంలో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు మోసపూరిత హామీలతో గద్దెఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నిలువునా ముంచిందన్నారు. ఒకపక్క మూడు పర్యాయాలుగా రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎస్సారెస్పీ కాలువలో నీరు ఉన్న వాటిని విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. వేల రూపాయలు వెచ్చించి వేసిన పంటలు పొట్ట దశకు వచ్చేసరికి నీరు లేక ఎండిపోతున్నాయి అన్నారు. ఎకరాకు 30000 ఖర్చు చేసి వేసిన పంటలకు నీరు లేక ఎండిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలను రైతులను ఉత్తం కుటుంబం మోసం చేస్తుందని ఆయన అన్నారు. ఇలానే ఉంటే రానున్న రోజుల్లో గ్రామాలలో నీటి ఎద్దడి కూడా వచ్చే ప్రభావం ఉందని వెంటనే స్పందించి చెరువులు కుంటలు నింపి రైతులకు మంచినీటికి నీటిని అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎస్సారెస్పీ కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతులతో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, రైతు సమితి అధ్యక్షులు సుంకరి అజయ్ కుమార్, మునగాల గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉడుం కృష్ణ, మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలి

## -ఎస్కే చాంద్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్



**రామన్నపేట మార్చి 5 ప్రజా జ్యోతి**తెలంగాణ ఉద్యమకారులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రేపు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం తీర్మానం చేయాలని ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డు ఇవ్వాలని 250 చదరపు గజాల స్థలము 25వేల రూపాయల పింఛన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులను గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపుమేరకు రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్కే చాంద్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపినారు అనంతరం రామన్నపేట మండల కేంద్రం నుంచి పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అమరవీరులకు నివాళులు అర్పించే విధంగా వారి గుర్తింపుగా మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం చేయాలని తెలిపినారుఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్, ఉద్యమ నాయకులు రెబ్బాసు రాములు, డాక్టర్ నకిరేకంటి అశోక్ కుమార్ , కందాల శివశంకర్ ,బేడిద లింగం,రవి ,శంకరయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# బిక్కేరులోకి నీరు వదిలి పరిసర ప్రాంత రైతులను ఆదుకోవాలి

## - మందు డబ్బాలతో ఎండిన పంటలతో నిరసన వ్యక్త చేసిన జానకిపురం గ్రామ రైతులు

**అడ్డగూడూరు మార్చి 5 (ప్రజా జ్యోతి)** ఆరుగాలం కష్టపడి ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనై వేసిన పంట కళ్ళముందే ఎండుతుంటే ఆ రైతు బాధ మాటలో చెప్పలేనిది. యాసింగి పంటకు నీరు లేక భూగర్భ జలాలు ఎండిపోవడం తో బికేరు వాగుపై ఎన్నో ఆశలతో పంటలు వేసిన రైతుల బాధ వర్ణాతీతం , తుంగత ుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కృషి ఫలితంగా బీర్ల ఐలయ్య సహకారంతో గత ఫిబ్రవరి నెలలో బిక్కేరు వాగులో కి నీరు వదలడం జరిగింది . దీనితో ఆ పరిసర ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేశారు కానీ వారం రోజులు మాత్రమే నీరు వదలడంతో మోత్కూరు,సదర్ షాపూర్, చెక్ డ్యాముల వరకు మాత్రమే నీరు అందింది దిగువన ఉన్న చిన్న పడిశాల, జానకిపురం, వస్తా కొండూరు, తాటిఎ ాముల, చిర్రగూడూరు, బిక్కేరు పరిసర ప్రాంత రైతులకు నిరాశే ఎదురుపడింది. రైతులు వేసిన వరి పంట నీరు లేక ఎండిపోతుంటే చూస్తూ ఉండడం తప్ప ప్రత్యామ్నాయ మార్గాలు ఏమీ లేవు బిక్కిరు నే నమ్ముకున్న రైతులకు నిరాశే మిగిలింది. దీనితో ఏమి చేయలేని స్థితిలో రైతులు ఎండిన పంటను పశువులను మేపడం జరుగుతుంది. తమ బాధను పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాడు అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో



రైతులు ఎండిన పంటలో నిలుచొని మందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేశారు. రైతు బిడ్డ రైతు కష్టం తెలిసినటువంటి మందుల సామేలు ఇప్పటికైనా తమ గోడును పట్టించుకోని మరో 10 రోజులపాటు బిక్కేరులోకి నీరును వదిలినట్లయితే తమ ప్రాంత చెక్ డ్యాములు నిండి యాసంగు పంట చేతికి అందుతుందని రైతులు అన్నారు. లేనియెడల తమకు ఆత్మహత్యలే గతి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రులు, శాసనసభ్యులు, రైతుల గోసను చూస్తూ ఉండకుండా రైతులను కాపాడాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో పచిమట్ల వెంకటయ్య,పంజాల అంజయ్య, అంబటి సమ్మయ్య, చింత వెంకటయ్య,బోనాల అశోక్, బాబు, పంగిడియ్య,శ్రీకాంత్,నవీన్,వెంకన్న, వెంకటయ్య, మహేందర్, తదితర రైతులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## - విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
## - చౌటుప్పల్ ఎంపీడీవో బొజ్జ సందీప్ కుమార్





**చౌటుప్పల్ మార్చి 5 ( ప్రజా జ్యోతి )** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని చౌటుప్పల్ ఎంపీడీవో బొజ్జ సందీప్ కుమార్ అన్నారు. బుధవారం తూప్రాన్ పేట లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ను ఎంపీడీఓ బొజ్జ సందీప్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజన శాలకు వెళ్లి నిర్వహణను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహర నాణ్యతను స్వయంగా పరిశీలించారు. భోజనం రుచిగా ఉందా అని విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం గదిని, వంట సరుకులను పరిశీలించి కాలపరిమితిని తెలుసుకున్నారు.వంట గది శుభ్రతగా ఉండాలని ఆదే శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని, తల్లిదండ్రుల ఆశలు తీర్చాలన్నారు. ఎంపీడీవో వెంట ఎంపీఓ అంజిరెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి ఏర్పుల విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇల్లును పరిశీలించిన ఆర్డీవో



**మునగాల మార్చి 5 (ప్రజా జ్యోతి):-**మునగాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ పరిశీలించారు. అనంతరం మునగాల రెవిన్యూ పరిధిలోని బరాకతి గూడెం నుండి కృష్ణ నగర్ వెళ్లే దారిలో ఆర్ 9 లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు ప్రాథమిక సర్వే నిర్వహిస్తుండగా అట్టి ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునగాల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు ,మండల సర్వేయర్ కే. సరిత, కాజా, భాస్కర్ ఇతర సిబ్బంది మరియు స్థానిక పట్టాదారులు పాల్గొన్నారు.

## నీరా కేఫ్ ను గీత కార్పొరేషన్ కు ఇవ్వాలి.



**నాగారం మార్చి 5 ప్రజా జ్యోతి.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీరా కేఫ్ ను గీత కార్పొరేషన్ కు ఇవ్వాలని గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాటిచెట్ల పై నుండి పడి చనిపోయిన గీత కార్మికులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు. గీత కార్మికులకు రాష్ట్రమంతటా సేఫ్టీ మొక్కలను అందజేయాలని కోరారు. వైన్ షాప్ టెండర్లు లో గౌడ కులస్తులకు 25% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు.జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని అన్నారు. లేనిపక్షంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మొగలగాని అనిల్ గౌడ్ మండల అధ్యక్షులు అనంతల సత్తయ్య గౌడ్ గోడిశాల యాదగిరి గౌడ్ మల్లేష్ సురేష్ నరసయ్య శేఖర్ నాగరాజు హుస్సేన్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం చేయాలి



**నాంపల్లి,మార్చి,05(ప్రజాజ్యోతి):**మండలంలోని ఒంటెద్దుగూడెంలో బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సమక్షంలో ఈనెల 9న మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం గురించి అన్ని గ్రామాల నాయకులతో చర్చించారు.ఈ సందర్భంగా కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య మాట్లాడుతూ వ్యవసాయ రైతులకు, కూలీలకు తెలియజేయాలని ఆన్నారు. మండలంలో అన్ని గ్రామాలకు శిబిరం కేంద్రం నుంచి ఉచిత రవాణా సౌకర్యం కలదని, ఇట్టి అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా అధ్యక్షులు ఉప్పల రమేష్ జన్మదిన వేడుకలు

**రాజపేట, మార్చి 5 (ప్రజా జ్యోతి)**రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, యాదగిరిగుట్ట లోటస్ టెంపుల్ శ్రీ వాసవి నిత్యాన్న సత్రం కార్యదర్శి ఉప్పల రమేష్ జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. రాజపేట మండల ఆర్యవైశ్యులు, పట్టణ రఘునాథపురం ఆర్యవైశ్యులు, జర్న లిస్టులు, తోటి స్నేహితులు, బంధువులు, ఆప్తులు వర్తక వ్యాపారస్తులు, నాయకులు ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేయగా పుష్పగుచ్ఛం, శాలువాలు, ప్రత్యేక బహుమతులతో సత్కరిం చారు. సత్కరించారు.పెంట రమేష్ తదితరులు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిర ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చన పూజలు జరిగాయి.




## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**భూదాన్ పోచంపల్లి, మార్చి 05 (ప్రజాజ్యోతి)** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్, తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగింది. తొలిరోజు పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో సెంటర్ వద్దకు రావడం జరిగింది. మరికొందరు సమయం లెట్ అవుతోంది అని పరీక్ష కేంద్రంలోకి ఆటోలో రావడం జరిగింది. పరీక్ష కేంద్రంలోకి వాచ్‌లు, సెల్‌ఫోన్లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను లోనికి అనుమతించలేదు. మోడల్ స్కూల్ లో 158 మంది విద్యార్థులకు గాను 2 గైర్హాజరైయ్యారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో 136 మంది విద్యార్థులకు గాను 4గురు గైర్హాజరైయ్యారు అని చీఫ్ సుపెరిడెంట్ ఎన్. నవీన్ కుమార్, వి.జ్యోతి తెలిపారు.

## రేవంత్ సర్కార్ నుండి అనుకోని అహ్వానం...

### - జలగం సుధీర్ కు అవకాశం దక్కేనా..?



**అనంతగిరి మార్చి 05( ప్రజా జ్యోతి)**2001 నుండి తెలంగాణ ఉద్యమం లో పాల్గొని, ఆ తర్వాత అమెరికాలో ఉన్నత ఉద్యోగం వదులుకుని సుమారు 8 సంవత్సరాలు కోదాడ స్థానిక సమస్యలతో పాటు ఫ్లోరోసిస్, విద్యా మరియు వైద్యానికి సంబందించిన అనేక సమస్యలపై పోరాటం చేసిన జలగం సుధీర్ కు ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి అహ్వానం అందినట్టు సమాచారం.2018-2023 అసెంబ్లి ఎన్నికల్లో కోదాడ నుండి బి.ఆర్.ఎస్ నుండి ఎం.ఎల్.ఏ టికెట్ ప్రయత్నం చేసి ఆ పార్టికి రాజీనామా చేసి అమెరికాలోని ప్రఖ్యాత ఆపిల్ కంపని లో కీలక పదవిలో ఉన్న జలగం సుధీర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తో కలిసి పని చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లోని ఇద్దరు కీలక మంత్రులు తమ అధికారుల ద్వారా  అహ్వానం పంపినట్లు తెలిపారు.టూరిజం శాఖ లో కీలక పదివి, బాలల హక్కుల కమిషన్ చైర్మన్ / సభ్యుడి  హెూదా కోసం అధికారులు సుధీర్ ని సంప్రదించగా ఇప్పటికే రాజకీయంగా, ఆర్ధికంగా నష్టపోవటం, పిల్లల చదువుల  వల్ల ఈ పదవులకు సరైన న్యాయం చేయలేనని సున్నితంగా సుధీర్  తిరస్కరించినట్లు చెప్పారు.తన లాంటి వారికి కాకుండా  తెలంగాణ లో కాంగ్రెస్ పార్టి కోసం పనిచేసిన విద్యావంతులకు, మేదావులకు అవకాశం ఇస్తే గౌరవంగా ఉంటుందని సుధీర్ తన సన్నిహితులతో చర్చించినట్లు తెలిపారు. 2014-2023 వరకు ప్రవాస భారతీయులకు పెద్దగా అవకాశాలు రాకపోవటం, ఇప్పుడు రేవంత్ సర్కార్ కొంతమంది ప్రవాస భారతీయుల అనుభవం, విద్యార్హతలు పరిశీలించి వారిని అహ్వానించటం తో ప్రవాస భారతీయ వర్గాల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ సంస్థల్లోనే పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు గుర్తించాలి :జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ మార్చి 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మే 4న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ సంస్థల్లోనే పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారుల ఆదేశించారు.

ఇందుకుగాను నల్గొండ పట్టణంలో ఆయా ప్రభుత్వ ఆ కళాశాలలు, పాఠశాలలను పరిశీలించాల్సిందిగా ఆమె ఆదేశించారు. నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల ఏర్పాటు విషయమై బుధవారం ఆమె తన  చాంబర్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సంవత్సరం ప్రభుత్వ సంస్థల్లోనే  నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. కాగా నల్గొండ జిల్లా నుండి సుమారు 2800 వరకు అభ్యర్థులు నీట్ పరీక్షలు రాసే అవకాశం ఉంది. ఇందుకు అవసరమయ్యే పరీక్ష కేంద్రాలను గుర్తించి ఆ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాల్సిందిగా జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి  వై.అశోక్ రెడ్డి, నీట్ ప్రవేశ పరీక్ష నోడల్ అధికారి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి  దశ్రు నాయక్, డీఈఓ బిక్షపతి, డిఎస్పి రమేష్, ఇతర అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## కనగల్ మండల కేంద్రంలో వివిధ

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

**కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాలను పరిశీలన**

**రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల లో భాగంగా గడచిన 15 నెలల్లోనే 1600 కోట్ల రూపాయల ఎల్ ఓసీలను అందిస్తున్నాం**

**కనగల్ లో ఏర్పాటు చేసిన గ్లూకోమా సెంటర్ పై అధికారులు జిల్లాలోని ప్రజలందరికి అవగాహన కల్పించాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**









**నల్గొండ మార్చి (ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్రప్రభుత్వం ప్రాథమిక విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాలను సందర్శించిన అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లా, కనగల్ పి హెచ్ సి లో తెలంగాలోనే మొట్టమొదటిసారిగా కంటి వ్యాధులకు సంబంధించిన గ్లూకోమో సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రోగం రాకముందే పరీక్షల ద్వారా గుర్తించినట్లయితే ఎలాంటి జబ్బుల బారినపడకుండా ఉండొచ్చని అన్నారు. ముందుగా తన నియోజకవర్గంలో ఇలాంటి పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందని, అనంతరం జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా గ్లూకోమో కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల లో భాగంగా గడచిన 15 నెలల్లోనే 1600 కోట్ల రూపాయల ఎల్ ఓసీలను అందించడం జరిగిందన్నారు. ఎవరైనా పేద ప్రజలు వైద్యం కోసం వస్తే 24 గంటలు ఎల్ఓసిని అందజేస్తున్నామని, అయితే ప్రైవేటు ఆసుపత్రులకు ఎల్ఓసి ఇచ్చేబదులుగా ఇక పై ప్రభుత్వ ఆసుపత్రులలోనే అన్ని రకాల సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు గాను హైదరాబాదులో 4 టిమ్స్ హాస్పిటళ్లను ఆర్ అండ్ బి ద్వారా నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. వరంగల్ లో 24 కోట్ల రూపాయలతో ఎంజీఎం లో సూపర్ స్పెషాలిటీగా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఇకపై ప్రైవేటు ఆసుపత్రికి బదులుగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఎల్ ఓ సి ఇచ్చే ఏర్పాట్లు చేస్తామన్నారు.  ఉస్మానియా ఆసుపత్రిలో నూతన భవన నిర్మాణానికి 2600 కోట్లతో  గోషా మహల్ స్టేడియంలో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, పాత భవనం అలాగే కొనసాగుతుందని వెల్లడించారు. కనగల్ లో ఏర్పాటు చేసిన గ్లూకోమా సెంటర్ పై జిల్లాలోని ప్రజలందరికి అవగాహన కల్పించాలని, వచ్చేవారం దేవరకొండ నియోజకవర్గం లో గ్లూకోమా కేంద్రాన్ని ప్రారంభిస్తామని  తెలిపారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిర్మించిన క్రిటికల్  కేర్ యూనిట్ ను ఈనెలాఖరుకు  ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అంతేకాక నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇతర ప్రాంతాలలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న 59 మంది డాక్టర్లను వెనక్కి పిలిపిస్తున్నామని తెలిపారు. ఏ ఒక్క పేదవాడు ప్రైవేట్ ఆస్పత్రికి వేళ్ళకుండా ప్రభుత్వ ఆసుపత్రి ద్వారానే పూర్తి వైద్య సేవలు అందిస్తామని ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఇలా త్రిపాఠి మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడ లేనివిధంగా పైలెట్ పద్ధతిన కనగల్ ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గ్లూకోమా సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రానున్న వారంలో 300 రేటినల్ ఇమేజెస్ సేకరించి వారి దృష్టికి సంబంధించిన వ్యాధులపై గ్లూకోమా మిషన్ ద్వారా పరీక్షించనున్నామని, కనగల్ తో పాటు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ గ్లూకోమా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక మోడల్ పీహెచ్ సిని తీర్చిదిద్దనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల ను ఏబిసిడిలుగా వర్గీకరించాలి

**మాదిగ ఉపకులాల వాటా 11% ఇవ్వాలి.**

**ఎం ఎస్ పి.జిల్లా అధ్యక్షులు**

**బకరం శీను మాదిగ బోడ సునీల్ మాదిగ**



**మల్లేపల్లి, మర్చి 5 (ప్రజాజ్యోతి) :**కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నాడు మార్కెట్ యార్డ్ నుండి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు మండల కేంద్రంలో  పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఏదుల ఎల్లయ్య మాదిగ  అధ్యక్షతన డప్పుల ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శీను మాదిగ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో కన్వీనర్ బోడ సునీల్ మాదిగ హాజరై  మాట్లాడుతూ మానవతా ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు పీడిత వర్గాలకు అండగా నిలిచి  అనేక ఫలితాలు సాధించిన చరిత్ర ఉందని వారు అన్నారు.అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  నియమించిన జస్టిస్ సెమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయి .అని వాటిని సవరించి ఎస్సీ రిజర్వేషన్లను నాలుగు భాగాలుగా ఏబిసిడిలుగా వర్గీకరించాలని, మాదిగ మరియు ఉప కులాలకు 11 శాతం వాటా కల్పించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో  మాదిగ ఎమ్మెల్యేలకు రెండు మంత్రి పదవి  ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మారపాక గోపాల్,చింతకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీనివాస్, చిన్న అడిసర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, పేర్వాల మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, పెండ్లిపాకుల మాజీ ఎంపీటీసీ వస్కుల మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పంది అనిల్ మాదిగ,చింతకుంట్ల ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వాస్కుల శ్రీనివాస్, పెండ్లిపాకుల అధ్యక్షులు వసుకుల కృష్ణయ్య,కోల్ ముంతలపాడు అధ్యక్షుడు వసుకుల యాదయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పంది అంజయ్య,పంది పెద్ద సాయిలు,ఎదుల పెద్ద అంజయ్య పంది నాగార్జున్ పంది గోపి ఎదుల వెంకటేష్ ఆదాం దావీద్  శంకర్ తిరిగి నాగేష్, పంది మధు,ఎదుల శీను,ఎదుల కొండలు, పంది చిన్న,అనిల్,వెంకటేష్,ఆడపు లింగయ్య,వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణం లో రంజాన్ పండుగను జరుపుకుందాం..

**- శాంతి కమిటీ సభ్యులు**
**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




**నల్గొండ మార్చి 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):** శాంతియుత వాతావరణం లో, ప్రశాంతంగా, సోదర భావంతో ఈ సంవత్సరం రంజాన్ పండుగను జరుపుకుందామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన "శాంతి కమిటీ" సమావేశంలో ఆమె మాట్లాడుతూ..... గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా రంజాన్ సందర్భంగా పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనుకోకుండా విద్యుత్తు సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కరించేందుకుగాను ఒక క్విక్ రెస్పాన్స్ టీమ్ వాహనం ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ ఎస్ ఈ వెంకటేశ్వర్లును ఆదేశించారు. నల్గొండ పట్టణంతో పాటు, ముఖ్యమైన పట్టణాలలో మసీదులు, ప్రార్థన స్థలాలు, రహదారులపై పరిశుభ్రత లోపించకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. విలీన గ్రామాలలో పారిశుధ్యాన్ని జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షించాలని చెప్పారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎక్కడ బెల్ట్ షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించగా, రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రత్యేకంగా తెల్ల కార్డుదారులకు ఇచ్చే రేషన్ విషయంలో గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే శాంతి భద్రతాలను జిల్లా ఎస్పీ పర్యవేక్షిస్తారని చెప్పారు. రంజాన్ రోజున పాల వినియోగం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల పాలు ఎక్కువగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కోరగా, డైరీ డెవలప్మెంట్ కు లేఖ రాయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే తిను బండారాల షాపులు షాపుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నంబర్ కు కాల్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరుగుతుందని, గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాత్రి సమయంలో షాపుల నిర్వహణ సమయంలో ఎలాంటి మార్పు ఉండదని, పోలిస్ తరఫున ఇందుకు సహకారం ఇస్తామని, ప్రకాశం బజార్లో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఫుట్ పాత్ వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా రాత్రిపూట పోలీస్ ద్వారా నాకబంది నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఎవరైనా కావాలని అపోహలు, అలజడులు సృష్టించడానికి ప్రయత్నిస్తే అటువంటి వారిని ముందే గుర్తించి బైండోవర్ చేస్తామని తెలిపారు. మత సామరస్యానికి సంబంధించి వచ్చే పుకార్లను ఎట్టి పరిస్థితులలో నమ్మొద్దని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, బందోబస్తు విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. కాగా శాంతి కమిటీ సభ్యులు గోలిమదుసూధన్ రెడ్డి, కాజా గౌస్ మొహిద్దిన్, సలీం, రఫీక్, షౌరయ్య తదితరులు మాట్లాడుతూ తాగునీరు, విద్యుత్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, శాంతిభద్రతల విషయంలో జిల్లా అంతా పెట్రోలింగ్ నిర్వహించాలని, రంజాన్ పండుగ జరిగే మార్చి 31 న ఎక్కువ మొత్తంలో సమూహాలు వెళ్లే అవకాశం ఉన్నందున పెట్రోలింగ్ పెంచాలని కోరారు. ఏవైనా సమస్యలను తెలియజేసేందుకు ఒక కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేయాలని, ఎల్పిజి గ్యాస్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకునే వారికి సమయాన్ని పెంచాలని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మకుండా చర్యలు తీసుకోవాలని, మసీదుల వద్ద నమాజు సమయంలో ప్రశాంతంగా ఉండేలా చూడాలని, సీసీ కెమెరాల నిఘా ఉంచాలని, రేషన్ కార్డు పై ప్రత్యేకంగా గోధుమలు, చక్కర ఇవ్వాలని, ఆయా మసీదుల వద్ద హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ఇమామ్ లు, మొజంల బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి తదితరులు మాట్లాడుతూ శానిటేషన్, తాగునీరు, విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, రంజాన్ సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు, శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు.



## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు 31లోగా పూర్తి ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ

**- మున్సిపల్ కమిషనర్ యూసుఫ్**






**మిర్యాలగూడ,మార్చి 05,( ప్రజాజ్యోతి ):-** మిర్యాలగూడ పట్టణంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు మార్చి 31 లోగా పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం రాయితీ లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ బుధవారం విలేఖరులకు తెలిపారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం 14,000 దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించిన అనంతరం వాటిలో నిషేధిత ప్రాంతం(ప్రోహిబిటెడ్ ఏరియా), గ్రీన్ జోన్లో లేని 1,861 దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కు అర్హత ఉన్నవి ఉన్నాయన్నారు. వాటితో పాటు నిషేధిత ప్రాంతంలో , గ్రీన్ జోన్లో లేకుండా ఉన్న వాటికి 25 శాతం రాయితీ ఇస్తూ ఎల్ ఆర్ ఎస్ కు ఆమోదం ఇస్తామని ఆయన తెలిపారు. డాక్యుమెంట్స్ అన్ని సక్రమంగా ఉంటే వెంటనే ఎల్ఆర్ఎస్ ను క్లియర్ చేస్తామని ఆయన తెలిపారు. 25 శాతం రాయితి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతు ఆటోలలో ప్రచారం చేస్తున్నామని, ప్రధాన కూడళ్ళ వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా ప్రతి మంగళవారం, గురువారం, ఆదివారం పన్నుల సమస్యలు పరిష్కరించేందుకు ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు రెవిన్యూ మేళా నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**రాజపేట, మార్చి 5 (ప్రజా జ్యోతి)** రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో విద్యార్థుల ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాల స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి చందా రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ పాల్గొన్నారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి వివరించారు. ప్రధానోపాధ్యాయులుగా కోకట్ల మనస్వి, విద్యా శాఖ మంత్రిగా బితోజు అక్షయ, ఎమ్మెల్యేగా బల్ల ధనుష్, కలెక్టరుగా కోకట్ల అక్షయ, జిల్లా విద్యాశాఖ అధికారిగా కలకుంట్ల సహస్ర, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా కటకం నైషిత మండల విద్యాశాఖ అధికారిగా వెంగళదాస్ మహేంద్ర ప్రసాద్, డాక్టర్లుగా సాయి ప్రణతి, అక్షర, సర్పంచిగా శివ సాయి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గా శెట్టి నవ్య శ్రీ, ఉపాధ్యాయులుగా చాగంటి శరణ్య, వడ్లకొండ భవ్య శ్రీ, భోగ వేదశ్రీ, వనం స్రవంతి, బిందు శ్రీ, రచ్చ భవ్య శ్రీ, సాయి తేజ, హేమేశ్వర్, ప్రణవి, సాత్విక, హర్షిత, వేదశ్రీ, నందిని, భావన, సారిక, దీక్షిత, వైష్ణవి, నవదీర్ సింహ, పి ఈ టీ లుగా ఆదిత్య, సాకేత్, ఆఫీస్ సబార్డినేట్ గా మిరియాల అర్జున్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ సత్తి రెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కలకుంట్ల కవిత, పాఠశాల ఉపాధ్యాయులు ఎలగందుల వెంకటేష్ , జూకంటి కరుణాకర్ , చింతకింది శ్రీనివాస్ , కీర్తి సరిత,ఇండ్ల రామచందర్ , అంగన్వాడీ టీచర్లు రజిత, సుజాత , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజాపేట లోఎండిన పశుగ్రాసం పొలానికి ట్యాంకర్లతో నీరు

**రాజాపేట, మార్చి 5 (ప్రజా జ్యోతి)**




రాజపేట మండల కేంద్రానికి చెందిన రైతు రేగు కనకయ్య సేద్యం చేసిన పదిగుంటల పశుగ్రాసం పంట భూగర్భ జలాలు అడిగంటి పోయిన కారణంగా ఎండిపోతుండగా ఆర్థిక భారాన్ని సైతం లెక్కచేయకుండా ట్యాంకర్ల ద్వారా నీరందిస్తున్నారు. దీంతో రైతు రేగు కనకయ్య తన ఆవేదన వ్యక్తం చేశారు. కాలువల ద్వారా రాజపేట మండలానికి నీరు రాకపోవడంతో, వరి ఇతర పంటలతో పాటు పశుగ్రాసం కూడా ఎండిపోతుం దని దీంతో పశువుల మేత కూడా అందించని దుస్థితిలో రాజపేట మండల రైతులు ఉన్నారని అన్నారు. కాల్వల ద్వారా సాగు జలాలు అందిస్తామని పాలకులు ఓట్లు దండుకొని రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని న్యాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజపేట మండల రైతులు తీవ్ర ఇబ్బందులకు నష్టాలకు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ ప్రకారం కాల్వల ద్వారా సాగు జలాలు అందించాలని డిమాండ్ చేశారు.

## శాస్త్రోక్తంగా శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**భూదాన్ పోచంపల్లి, మార్చి 05 (ప్రజాజ్యోతి)**మండలంలోని కనుముక్కుల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ద్వావింశతి (22వ) వార్షిక బ్రహ్మోత్సవలలో భాగంగా బుధవారం రోజున ఉదయం గరుడ ఛాయాధివాసం, హవనం, ధ్వజారోహణం మహా నివేదనం సాయంత్రం భేరి పూజ, దేవతాహ్వానం, హెూమం, బలిహరణం మహా నివేదనం. అలాగే శ్రీ మార్కండేయ భజన మండలి పోచంపల్లి వారిచే భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు మాజీ జడ్పీటీసీ కోట మల్లారెడ్డి పుష్పలత ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల మార్చ్05(ప్రజాజ్యోతి)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉడుగు శ్యామ్, పాలకూరి కాశయ్య ఇటీవల కాలంలో మరణించగా ఆ కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,మాజీ ఎంపీటీసీ పొలగొని స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు,పట్ల జనార్ధన్,జనాపాల శ్రీను,కురుపటి లింగయ్య,ఉయ్యాల నరేష్,మర్రి రమేష్,మెడబోయిన శ్రీను, నడింపల్లి గోపాల్,అనంతల శంకర్, రూపని ఎల్లయ్య,ఉడుగు పాండు మందుగల కుమార్,మర్రి యాదయ్య,వరికుప్పల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతటి పారిజాత నరసింహా గౌడ్ పుట్టినరోజు వేడుకలు



**చిట్యాల మార్చ్ 05(ప్రజాజ్యోతి)**చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన నకరికల్లు శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అనుచరుడు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా వెలిమినేడు ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరము అంశాల శ్రవణ్,గోలి నరేష్ ఆధ్వర్యంలో వెలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అరూరి నరసింహ,కాటం సత్తయ్య,దేశపోయిన మల్లేష్,గోలి మహేష్,చింతకింది వెంకటేష్, వడ్డేపల్లి శివప్రసాద్,ఎండి అమీర్, ఉమెంతల శివ,ఆరూరి శివకుమార్,గుండ్లపల్లి సైదులు, బైకాని స్వామి,ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఐ ల ను ఇద్దరిని సస్పెండ్ చేసిన కలెక్టర్.....




**మోతె మార్చి 5 ( ప్రజా జ్యోతి ):**సూర్యాపేట జిల్లా మోతె మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు గిర్దావర్లు (ఆర్ఐ)లను బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సస్పెండ్ చేశారు.ఆర్ఐలు పనిచేస్తున్న ఎస్.కె మన్సూర్ అలీ,జె.నిర్మలదేవి పలు రికార్డులను ట్యాంపరింగ్ చేసినట్లుగా ఆరోపణలు రావడంతో విచారణకు ఆదేశించడం జరిగిందని, విచారణలో ట్యాంపరింగ్ జరిగినట్లు నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేసినట్లుగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన:సీఐ నాగరాజు

### - క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**చిట్యాల మార్చ్05(ప్రజాజ్యోతీ)** చిట్యాల పట్టణంలో గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నార్కట్ పల్లి సిఐ నాగరాజు,మండల విద్యాధికారి సైదా నాయక్,ఎస్సై ధర్మ ఘనంగా ప్రారంభించారు.పాఠశాల నేషనల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైన్ విద్యార్థులు గౌరవ వందనం చేసి ముఖ్య అతిథులకు స్వాగతం పలికారు.అనంతరం సీఐ నాగరాజు జ్యోతిప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,కష్టపడి చదివితే అందరికీ మొదటి ర్యాంకు వస్తుంది కానీ,క్రీడల్లో మాత్రమే గెలుపు ఓటములు ఉంటాయని ,క్రీడలు ఆడటం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చుని,ప్రతి విద్యార్థి కచ్చితంగా క్రీడల్లో పాల్గొనాలని, సమాజంతో క్రమశిక్షణగా ఎలా ఎదగాలో



విద్యార్థులకు తెలియజేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్,జూలకంటి వేణుగోపాల్ రెడ్డి,పాఠశాల ఏఓ పోల గోవర్ధన్,వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

### - విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**చిట్యాల మార్చ్ 05(ప్రజాజ్యోతి)** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా వివిధ హోదాలలో అనేక పాత్రలను పోషించి ఉపాధ్యాయులచే మనలను పొందారు ముఖ్యంగా ఆర్ జెడిగా శివకార్తి డిఈఓ వరుణ్ కుమార్ ఎంఈఓ గా దీక్షిత్ ప్రధానోపాధ్యాయులు భరద్వాజ పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కని అభినయం కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి సుశీల, సుభాషిని,అరుణ,గోవర్ధన్, శ్రీనివాసులు,హరిప్రసాద్,ఆజిత నిర్మల,భార్గవి,అనురాధ,లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు,శంకర్,దయాకర్, నాజీనిన్,ప్రవీణ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల ప్రాథమిక పాఠశాలలో**

చిట్యాల పట్టణం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు కలెక్టర్గా పాల సిరి చందన జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారిగా దుష్వంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందిత విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా వివిధ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ పాల్గొని మాట్లాడుతూ మేము పరిపాలన చేసుకోగలరని విద్యార్థులు ముందుకు వచ్చి ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహించడం పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పరిపాలన దినోత్సవం ఎంతో ఆసక్తి ఉత్సాహాన్ని రేకెత్తిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాదం బిక్షపతి, సరిత,సుధాకర్ రెడ్డి,శారద,సతీష్ కుమార్,చైతన్య,వెంకటేశ్వర్లు, పుష్పలత,మహేశ్వరి,మాధవి, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

**నేరడ ప్రాథమిక పాఠశాలలో**

నేరడ ప్రాథమిక పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్గా కర్నాటి నితీష్, డీఈవోగా ఐతరాజు ప్రసన్న,ఎంఈఓ హర్షిత, ప్రధానోపాధ్యాయులు అభినవ, వివిధ విద్యార్థుల ఉపాధ్యాయుల పాత్ర పోషించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు,ఉపా








ధ్యాయులు హేమలత,రంగా రామలింగయ్య, పోశం లింగస్వామి పాల్గొన్నారు.

**ఆరెగూడెం ప్రాథమిక పాఠశాలలో**

చిట్యాల మండలం ఆరెగూడెం ప్రాథమిక పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా పలువురు పాత్రలు చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రేవతి, ఉపాధ్యాయులు సత్యపాల్, సుధాకర్ రెడ్డి,అరుణ,రజిత, ఉజ్వల,వాలంటరీస్ మహేశ్వరి, మహేశ్వరి పాల్గొన్నారు.

## సైబర్ జాకృత్క దివాస్ సందర్భంగా నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన సదస్సు

**సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి**
**సోషల్ మీడియాలో వచ్చే లింకులు ఓపెన్ చేయకూడదు**
**సైబర్ నేరాలు పలు రకాలు ఉంటాయి**
**నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు**



**నల్గొండ మార్చ్ 5 (ప్రజా జ్యోతి)** సైబర్ జాకృత్క దివాస్ సందర్భంగా నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై సైదా బాబు ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాల పలు రకాలుగా గురించి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ నేరగాళ్లుచేసే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనుమానాస్పద వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ ని ఎత్తోద్దని డిజిటల్ అరెస్ట్ సైబర్ స్టాకింగ్ వర్క్ ఫ్రం హోం పేరుతో మనల్ని ఆకర్షితులను,చేసి కొన్ని సార్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులు కాజేస్తారు అని సూచించారు. వాటిని మీరు నమ్మకూడదని ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్1930కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. అలాగే సోషల్ మీడియా లో వచ్చే లింకు ఓపెన్ చేయొద్దు అని ముఖ్యంగా విద్యార్థి విద్యార్థునిలు వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడం మంచిదని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లను అటెండ్ చేయకూడదని ఇది అంత సైబర్ నేరగాళ్ల పన్నాగం అని మరియు బ్యాంకు అకౌంట్లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శేఖర్, సైబర్ వారియర్ హెడ్ కానిస్టేబుల్ రేవతి ,హెడ్ కానిస్టేబుల్ రమేష్, సుమన్,అంజి, పిసి రేణుక ,బాలయ్య ,గణేష్ పోలీస్ పాల్గొన్నారు

## విద్యాభివృద్ధి కోసం సువెన్ ఫార్మా సేవలు

# అభినందనీయం

### సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 05(ప్రజాజ్యోతి):**విద్యాభివృద్ధి కోసంసువెన్ ఫార్మాస్యుటికల్స్ చేసే సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయం,అమోఘం అని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సువెన్ ఫార్మా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్ ) లో భాగంగా అక్షర ఫౌండేషన్ ద్వారా సువెన్ ఫార్మా పరిసర ప్రాంత విద్యార్థులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సువెన్ ఫార్మా కంపెనీ ఎన్నో మెడికల్ క్యాంపులు,మంచినీటి సౌకర్యాలను కల్పించిందని వివరించారు.విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడవద్దు అనే ఉద్దేశంతో,పేద విద్యార్థులు ఎక్కువగా చదువుకోవాలని సదాశయంతో సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా చెక్కుల పంపిణీ చేపట్టడం హర్షనీయమన్నారు.సూర్యాపేట లో షీ టీం,భరోసా సెంటర్ ను సువెన్ ఫార్మా ఏర్పాటు ఎస్పీ గుర్తు చేశారు.సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సువెన్ ఫార్మా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు కూడా చేపట్టడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ సూర్యాపేట పురపాలక సంఘ పరిధిలోని ఉన్నత పాఠశాలలో జాన్యా ఫౌండేషన్ ల్యాబ్ ఇన్ బాక్స్ ద్వారా మ్యాథమెటిక్స్,కెమిస్ట్రీ,ఫిజిక్స్ తదితర విభాగాలలో ప్రయోగాల ద్వారా శాస్త్రీయ విద్యా విధానాన్ని సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో అందిస్తున్నామని వివరించారు.అగస్య ఫౌండేషన్ ద్వారా మొబైల్ సైన్స్ ల్యాబ్ తో పాఠాలను ప్రయోగాత్మకంగా ఉన్నత పాఠశాలలో సైన్స్ పట్ల విద్యార్థుల ఆసక్తిని పెంపొందించే విధంగా ప్రయోగాల ద్వారా వివరిస్తూ భవిష్యత్తులో సైన్స్ పై విద్యార్థులు పట్టు సాధించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.మూఢనమ్మకాల పట్ల విద్యార్థులలో చైతన్యం కలిగిస్తున్నామని,శాస్త్రీయ భావనలు పెంపొందించడానికి పలు రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.సువెన్ ఫార్మా పరిసర ప్రాంతాలలో పేద గిరిజన విద్యార్థులలో డ్రాపౌట్స్ ను తగ్గించి ఉన్నత విద్యను అందించాలని ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు బూట్లు,టైలు,బెల్టులు,బ్యాగులు,నోటు పుస్తకాలు చెప్పారు అందజేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు,అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ కుమార్ రెడ్డి,సువెన్ సీనియర్ మేనేజర్ వెంకటరమణ,డిప్యూటీ మేనేజర్ సైదులు,ఫెసిలిటీ మేనేజర్ జీవన్ నాయక్,మహేష్,వివిధ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎకనామిక్స్ లో పేర్ల బాలుకు డాక్టరేట్ ...





హాలియా,మార్చి5 (ప్రజా జ్యోతి) ఉస్మానియా యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగంలో పేర్ల బాలుకు డాక్టరేట్ ప్రకటించినట్లు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ సోమవారం ప్రకటించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి,ఎస్ ఆర్ సి డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఫైనాన్స్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన కు పేర్ల బాలుకు డాక్టరేట్ లభించిందన్నారు.నల్లగొండ జిల్లా అనుముల మండల పరిధిలోని కుపాస్ పల్లి గ్రామం విద్యార్థి డాక్టరేట్ పొందినందుకు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు స్నేహితులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన పేర్ల బాలు తన పరిశోధనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన పేద లబ్దిదారులకు ఇళ్ల స్థలాలను అందించాలి..

### -సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



**నిడమనూరు,మార్చి 05(ప్రజాజ్యోతి):** అర్హులైన పేద లబ్దిదారులకు ఇళ్ల స్థలాలను అప్పగించకుండా పట్టా కాగితాలు పంచి చేతులు దులుపుకున్నారని, వారికి కెటాయించిన స్థలంలో వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం ప్రజాపోరులో భాగంగా సీపీఎం పార్టీ ఆద్వర్యంలో నిడమనూరు మండలంలోని ముకుందాపురంలో పేదలకు కేటాయించిన ఇల్ల స్థలాలను పరిశీలించి అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 840లో సుమారు 37 మందికి 75 గజాల చోప్పున 2023లో అప్పటి ప్రభుత్వంలోని ఎమ్మెల్యే హడావుడిగా ఇళ్ల స్థలాల కోసం పట్టాలు పంపిణీ చేసి స్థలం అప్పగించడంలో నిర్లక్ష్యం చేశారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించి పోరాటం చేస్తామని, ప్రజా ప్రతినిధులు, అధికారులు పేదలను పట్టించుకోకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులడు కొండేటీ శ్రీను నిడమనూరు మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, కత్తి లింగారెడ్డి, కోమండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య, మలికంటి చంద్ర శేఖర్, సదర్శన్, కుంచె శేఖర్, యశోద గ్రామస్థులు తదితరులు, పాల్గొన్నారు.



## బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

### భార్యకు తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు..



**నాంపల్లి,మార్చి, 05(ప్రజాజ్యోతి):** బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వడ్డేపల్లి గ్రామ సమీపంలో రోడ్డు మూల మలుపు వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... నాంపల్లి మండలం కేంద్రానికి చెందిన పూల సత్తయ్య, సత్తమ్మ కుమారుడు రవి బుధవారం రాత్రి అందజ తొమ్మిది గంటల సమయంలో మర్రిగూడ మండలం వట్టిపల్లిలో బత్తాయి తోట పనులు ముగించుకొని ఎస్ డబ్ల్యూ లింగోటంలో తన అత్తగారి ఊరి మీదుగా భార్యతో సహా బైక్ పై తన స్వగ్రామమైన నాంపల్లికి తిరిగి వచ్చే క్రమంలో వడ్డేపల్లిలో రోడ్డు మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి పడటంతో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యకు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ లో మర్రిగూడెం ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. గతంలో జరిగిన సంఘటనల గురించి స్థానికులు చెప్పిన వివరాలు గతంలోనే ఈ మూల మలుపు ఓవర్ స్పీడ్ తో కొంతమంది, యాక్సిడెంట్స్ కొంతమంది ప్రాణాలు కోల్పోయారని, మరి కొంతమంది గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారని అన్నారు. ఈ విషయం పై అధికారులు కూడా గతంలో చెప్పడం జరిగిందని, అయినా ఈ ప్రమాద మూల విషయంపై అధికారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ములమలుపు వద్ద హెచ్చరిక లాంటి బోర్డు నాటాలని స్థానిక కోరుతున్నారు.

## కవల పిల్లల అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**కోదాడ టౌన్, మార్చి 5 (ప్రజా జ్యోతి):**:పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో కవల పిల్లల అసోసియేషన్ ఆధ్వర్యంలో 120 మంది పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి పంపిణీ బుధవారం ఎంఈఓ షరీఫ్ షరీఫ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అసోసియేషన్ సభ్యులను కొనియాడారు. పదో తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కవల పిల్లల అసోసియేషన్ అధ్యక్షుడు చలిగంటి.రామారావు,కార్యదర్శి నోముల శరత్, కోశాధికారి కొల్లూరు శ్రీనివాస్, చలిగంటి.లక్ష్మణ్ ,అహ్మద్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

